## నేడు రిలే నిరాహారదీక్షకు రండి విజయవంతం చేయండి : చీమల శ్రీనివాసులు)






**పామిడి /గార్లదిన్నె,ఆగస్టు07.అక్షర టైమ్స్:-** ప్రజా సమస్యల పరిష్కారం కోసం డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, రాష్ట్ర వైయస్సార్సీపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలలో భాగంగా నేడు శనివారం మండల కేంద్రమైన గార్లదిన్నెలో నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ పిలుపుమేరకు రిత్వక్ నేతృత్వంలో రైతు విభాగ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షకు మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తదితరులు తప్పక హాజరై విజయవంతం చేయాలని వైసిపి మండల ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. నిరుద్యోగ భృతి 3,000 వెంటనే అమలు చేయాలని, డీఎస్సీలో దగాపడ్డ నిరుద్యోగులు, విద్యార్థి యువతీ యువకులు, ఫీజు రియంబర్స్మెంట్ కోసం తపన చెందే విద్యార్థి తల్లిదండ్రులు, రైతు రుణమాఫీ కావాలన్నా రైతులు, మాజీ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు వాలంటీర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, మత్స్యకారులు, కోఆప్షన్ నెంబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు నేడుశనివారం గార్లదిన్నెలోని వైఎస్సార్ సర్కిల్ లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై. నారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ వి. షారోన్ కుమార్ సారధ్యం వహిస్తునట్లు ఆయన తెలిపారు.

## అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందించడమే లక్ష్యం

### క్లస్టర్--3 ఇన్‌చార్జి చినగాని నరసింహ యాదవ్



**ముదిగుబ్బ,ఆగస్టు07.అక్షరటైమ్స్:-** ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని కూటమి ప్రభుత్వం వరుసగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం క్లస్టర్--3 ఇన్‌చార్జి చినగాని నరసింహ యాదవ్ అన్నారు. కేవలం 15 రోజుల వ్యవధిలో మూడు కీలక సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనిచ్చే 'తల్లికి వందనం', వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులకు సామాజిక భద్రత కల్పించే 'ఎన్టీఆర్ భరోసా', చేనేత కార్మికుల అభ్యున్నతికి చేపట్టిన 'చేనేత సేవలో' పథకాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక పాలన అందిస్తోందని పేర్కొన్నారు.భవిష్యత్తులో పేదలు, రైతులు, మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు."ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని చినగాని నరసింహ యాదవ్ స్పష్టం చేశారు.

## డీఎస్సీ స్కాంపై సీబీఐ విచారణ కోరుతూ

### మడకశిరలో రెండో రోజు రిలే నిరాహార దీక్ష





**మడకశిర,ఆగస్టు07.అక్షరటైమ్స్:** డీఎస్సీ 2025 స్కాంపై సీబీఐ విచారణ చేపట్టాలని, డీఎస్సీ లీకేజీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆగస్టు 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో రెండో రోజు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ లీకేజీ వ్యవహారం వల్ల నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వై.సి. గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర వక్కలిగ విభాగ అధ్యక్షులు రంగేగౌడ్ తదితరులు హాజరయ్యారు.అలాగే రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి, మండల కన్వీనర్ కళ్ళుమరి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.వివిధ విభాగాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. డీఎస్సీ సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు సూర్యనారాయణ రెడ్డికి సిపిఐ, ఎంఆర్పిఎస్ నాయకుల ఘన సన్మానం



**యాడికి, ఆగస్టు 07 అక్షరటైమ్స్:-** స్వాతంత్ర్య ఉద్యమ సేవలకు గాను కేంద్ర ప్రభుత్వ సేవా పురస్కారం అందుకున్న అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలానికి చెందిన సీనియర్ సిపిఐ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సూర్యనారాయణ రెడ్డిని శుక్రవారం యాడికి మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు.యాడికి సిపిఐ మండల శాఖ, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సూర్యనారాయణ రెడ్డి గారి సేవలు, ప్రజాపోరాటాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలను యువత గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ యాడికి మండల శాఖ నాయకులు, ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం యాకర్లకుంట్లపల్లిలో వ్యవసాయ అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదిగుబ్బ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్





ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటితో అధిక లాభాలిచ్చే పంటల సాగుపై అధికారుల సూచనలు ముదిగుబ్బ మండలంలోని ముక్తపురం పంచాయతీ పరిధిలోని యాకర్లకుంట్లపల్లిలో రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, సుస్థిర సాగు విధానాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి విజయకుమార్, ఏడీఏ సనవుల్లా, ముదిగుబ్బ మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, హెచ్‌ఓ శ్రీనివాసులు, వీహెచ్‌ఏ ప్రియాంక పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికత, పంటల నిర్వహణ, నీటి వనరుల సమర్థ వినియోగం, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముదిగుబ్బ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. తుమ్మల మనోహర్ మాట్లాడుతూ, రైతే దేశానికి వెన్నెముక అని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు సాగు వ్యయాలను తగ్గించే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, ఆధునిక వ్యవసాయ విధానాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి రైతు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగలిగే, తక్కువ వ్యవధిలో కోతకు వచ్చే, మార్కెట్‌లో మంచి ధర లభించే పంటలను ఎంచుకోవాలని సూచించారు. వర్షాధార ప్రాంతాల్లో వేరుశెనగ, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయల వంటి పంటలను పరిస్థితులకు అనుగుణంగా సాగు చేస్తే మంచి లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. అలాగే పంటల నాణ్యత పెంపు, మట్టి పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగం, సూక్ష్మ సేద్య పద్ధతులు, ఆధునిక వ్యవసాయ పరికరాల వినియోగం, నీటి పొదుపు చర్యలు పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని అధికారులు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# ఎల్‌నినో ప్రభావం వల్ల ఎండిపోతున్న చెరువులు - అడుగంటుతున్న భూగర్భ జలాలు.!





ముదిగుబ్బ మండలంలో తీవ్ర వర్షాభావం..

నీరులేక వెలవెలబోతున్న చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు,వంకలు

సాగునీరు లేక రైతుల ఆవేదన..

తాగునీటి సమస్యపై గ్రామాల్లో పెరుగుతున్న ఆందోళన

**ముదిగుబ్బ,ఆగస్టు07.అక్షరటైమ్స్:-** ఒకప్పుడు వర్షాకాలంలో నీటితో కళకళలాడిన చెరువులు నేడు వెలవెలబోతున్నాయి. ముదిగుబ్బ మండలంలో ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు, వంకలు దాదాపు అడుగంటిపోయాయి. చెరువుల అడుగు భాగం బయటపడగా, పగుళ్లు పడిన నేల, ఎండిపోయిన బురద మాత్రమే కనిపించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జూన్‌లో ప్రారంభం కావాల్సిన సాధారణ వర్షాలు ఆలస్యమవడంతో పాటు, కురిసిన స్వల్ప వర్షాలు కూడా జలాశయాలను నింపలేకపోయాయి. దీంతో మండలంలోని అనేక గ్రామాల్లో నీటి నిల్వలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం కొన్ని చెరువుల్లో అడుగుభాగంలో మాత్రమే కొద్దిపాటి నీరు మిగిలి ఉండగా, మిగిలిన ప్రాంతమంతా ఎండిపోయి బీడుభూమిని తలపిస్తోంది. ఈ పరిస్థితి రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వేరుశెనగ, ఉల్లి తదితర పంటల సాగు నీటి కొరతతో ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో సాగునీటి కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు పశువులకు తాగునీరు దొరకక పశుపోషకులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు పూర్తిగా నిండకపోవడంతో భూగర్భ జలాల పునరుద్ధరణ కూడా నిలిచిపోయింది. ఇదే పరిస్థితి మరికొన్ని వారాలు కొనసాగితే తాగునీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు మండలంలోని జలవనరులపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే చెరువుల పూడికతీత, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు చర్యలను అత్యవసరంగా చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మడకశిర అడవుల్లో విత్తన బంతుల కార్యక్రమం

### అటవీ సంరక్షణకు మరో ముందడుగు

### ఎఫ్‌బిఓ జి. దివాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం





**మడకశిర,ఆగస్టు07.అక్షరటైమ్స్:-** మడకశిర అటవీ శాఖ పరిధిలో పచ్చదనం పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా బెగర్లపల్లి, శివాపురం గ్రామాల పరిధిలోని అటవీ ప్రాంతాల్లో విత్తన బంతులను వెదజల్లే కార్యక్రమాన్ని నిర్వహించారు.మడకశిర నార్త్ ఆర్‌ఎఫ్ కాంప్ట్. 365లో జరిగిన ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.అడవుల్లో సహజంగా మొక్కలు పెరిగేలా చేయడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.వర్షాకాలంలో విత్తన బంతులకు తగినంత తేమ లభించడం వల్ల అవి మొలకెత్తి మొక్కలుగా ఎదుగుతాయని పేర్కొన్నారు.అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాలను గుర్తించి వివిధ రకాల విత్తనాలతో తయారు చేసిన బంతులను వెదజల్లారు. ఈ కార్యక్రమం ద్వారా అడవుల విస్తీర్ణం పెరగడంతో పాటు జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు.ప్రకృతి పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని, అడవులను కాపాడుకోవడంలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని అటవీ శాఖ అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓ జి. దివాకర్ ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.మడకశిర ప్రాంతంలో పచ్చదనం పెంపునకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అధికారులు తెలిపారు.

## తాడిమర్రి మండలంలో రైతన్న మీకోసం



**తాడిమర్రి,ఆగష్టు07.అక్షరటైమ్స్:-** తాడిమర్రి మండలంలోని పది రైతు సేవా కేంద్రాల పరిధిలో అన్ని గ్రామాల్లో శుక్రవారం రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్నినిర్వహించడంజరిగింది ని వ్యవసాయఅధికారి శంకర్ నాయక్ తెలిపారు,వర్షాభావ పరిస్థితులు కారణంగా యుద్ధ ప్రాతిపదిక మీదఈకార్యక్రమం ప్రారంభించబడినదన్నారు,ప్రతి గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ పంట నమోదు కార్యక్రమం తో పాటు రైతన్న మీకోసం అనేటువంటి కార్యక్రమము రైతుల దగ్గరికి వెళ్లి వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి కాబట్టి పూర్తిగా వదిలిపెట్టేసి బహు రకాల పైన మిశ్రమ పంటలను వేసుకోవాలి పిఎండిఎస్ పద్ధతిలో తక్కువ వర్షపాతం లోనైనా ఏకకాలంలో ఒకే భూస్తీర్ణంలో అనేక రకాలైనటువంటి విత్తనాల్ని వేసుకున్నట్లయితే ఆకుకూరలు తీగ జాతి పంటలు కాయగూర పంటలు పప్పు దినుసుల పంటలు నూనె జాతి పంటలు ఇవన్నీ కూడా వేసుకున్న దగ్గర నుండి ఎప్పుడైతే వర్షం వస్తుందో వర్షం వచ్చేంతవరకు ఈ విత్తనాలు భూమిలో సురక్షితంగా ఉండి పెద్ద గొప్ప వర్షం వచ్చినప్పుడు అవి మొలకెత్తి ప్రతినెల రైతుకు రాబడిని ఇస్తాయన్నరు,కావున రైతు సోదరులు ఈ వర్షాభావ పరిస్థితుల నుండి రక్షింపబడాలి అనే ఉద్దేశంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పిఎండిఎస్ పద్ధతులను పాటించి రైతులు లాభపడాలని తెలియజేయడమైనది, ఈ కార్యక్రమము శుక్రవారం నుండి రాబోవు ఐదు రోజుల వరకు నిరంతరాయంగా ప్రతి గ్రామంలో ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో రైతుల తోటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు యెల్నినో పైన పూర్తిస్థాయిలో సాంకేతిక సలహాలు ఇచ్చి రైతులు యెల్నినో బారిన పడకుండా రక్షింపబడాలనేది ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమన్నరు,ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉద్యానవన సిబ్బంది పట్టు పరిశ్రమ సిబ్బంది మత్స్యశాఖ సిబ్బంది పాడి పరిశ్రమల సిబ్బంది వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడమైనది,రైతులకు మరి ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా పశువులు గొర్రెల కాపరులు ఈ వర్షాభావ పరిస్థితుల వలన తీవ్రమైనటువంటి నీటి ఎద్దడిని మేత కొరతను ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది కావున రైతులకు బయలు భూములు బీడు భూములు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ పిఎండిఎస్ రూపంలో జొన్నవిత్తనములు వేసుకున్నట్లయితే పశువులకు వర్షాభావ పరిస్థితుల్లో గడ్డి కొరత లేకుండా కనీసం మేత అయిన వస్తుందని అధికారులు సూచించడం అయినది అదేవిధంగా మిశ్రమ వ్యవసాయం లో భాగంగా గొర్రె పొట్టేళ్లను తెచ్చుకొని మూడు నాలుగు నెలలు మేపినట్లు అయినా నాలుగింతలు ధర పలికి రైతులకు లాభం చేకూరుతుందన్నరు,కావున గుర్రపుట్టెండ్ల యాజమాన్యం చేసుకోవచ్చని తెలియజేయడమైనది.

## నాగులగుబ్బలకు చెందిన వ్యక్తి అదృశ్యం ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

### చెవులు వినపడవు, మాటలు రావు.. సమాచారం తెలిసిన వారు వెంటనే తెలియజేయాలని అభ్యర్థన



**ముదిగుబ్బ,ఆగస్టు07.అక్షరటైమ్స్:-** ముదిగుబ్బ మండలం నాగులగుబ్బల గ్రామానికి చెందిన కసినగారి జయరాములు (65) 3 రోజుల నుండి కనిపించకుండా పోయారు. ఆయన ఇంటి నుంచి వెళ్లిన అనంతరం తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. జయరాములుకు చెవులు వినపడవని, మాటలు కూడా రావని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఆయన ఆచూకీ కోసం బంధువులు, గ్రామస్తులు గాలింపు చేపట్టారు. ఎవరికైనా కసినగారి జయరాములు ఆచూకీ తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా కుటుంబ సభ్యులను 6300138956 నంబర్‌లో సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఈ సమాచారాన్ని వీలైనంత ఎక్కువ మందికి చేరవేసి సహకరించాలని కోరారు.

## సిద్ధరాంపురం గ్రామానికి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### 17 లక్షలతో కొత్త మోటారు, బోరు, పైప్‌లైన్ పనులు





**బుక్కరాయసముద్రం,ఆగస్టు07.అక్షరటైమ్స్:-** బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం గ్రామంలో తీవ్రంగా ఉన్న త్రాగునీటి సమస్యతో సత మత మవుతున్న సిద్ధరాంపురం గ్రామానికి శాశ్వత పరిష్కారం లభించింది. బుక్కరాయసముద్రం నుండి 17 లక్షల రూపాయల నిధులతో కొత్త మోటారు, బోరు మరియు పైప్‌లైన్ పనులను చేపట్టారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరు చేయించారు. ఈ పనుల్లో భాగంగా డి ఈ మరియు ఏ ఈ క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, వేగంగా పూర్తి చేసే అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. వీకొత్త పైప్ లైన్ పూర్తి అయితే సిద్దరాంపురం గ్రామ ప్రజల దశాబ్దాలను త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సిద్దరాంపురం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబులపతి తదితరులు పాల్గొన్నారు